జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 19,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## దివ్యాంగు విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**జనగామ, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** దివ్యాంగ విద్యార్థులకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలీంకో సంస్థ కార్పొరేషన్ సహకారంతో, జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న (66) మంది దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను వారికి అందించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని,



# వామ్మో కొడకండ్లా!

## బస్సులు సరిగా ఉండవు ఉన్నవి సమయానికి రావు

## అధికారులకు ధ్యాస లేదు.. పాలకులకు పట్టింపు లేదు..

**జనగామ ప్రతినిధి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :**

కొడకండ్ల మండల కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి సమయానికి సరిగా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రూట్లో బస్సులు వేయాలనే ధ్యాస అధికారులకు లేదని, కనీసం పాలకులకైనా పట్టింపు లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వామ్మో కొడకండ్ల నా ? బస్సులు సరిగా ఉండవు! ఉన్నవి సమయానికి రావు అనేలా తయారైంది పరిస్థితి. గతంలో కనీసం గంటకు ఒక బస్సు జనగామ, హైదరాబాద్ వెళ్లేందుకు ఉండేది. కానీ ఇప్పుడు ఉదయం 5:30 గంటల నుండి 10 గంటల వరకు గంటకు ఒకటి చొప్పున బస్సులు ఉన్నా 10 గంటల తర్వాత మధ్యాహ్నం మూడున్నర వరకు జిల్లా కేంద్రమైన జనగామ రూట్లో ఒక్కటంటే ఒక్క బస్సు లేదు. దాదాపు ఐదు గంటలపాటు ప్రధాన రూట్లో బస్సు సర్వీసు లేదంటే ఈ రూటుపై అధికారులకు ఉన్న నిర్లక్ష్యం, పాలకులకు ఉన్న పట్టింపు ఏమిటో అర్థం అవుతుంది. ఈ సమయంలో జనగామ, హైదరాబాద్ కు వెళ్లాలంటే ప్రజల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక జనగామ వెళ్లాలంటే మొండ్రాయి చౌరస్తాకు,.

వివరాలు 2లో..

## 'డ్రాగన్ ఫ్రూట్' సాగు చేస్తున్న యువ రైతును అభినందించిన కలెక్టర్..



**దామెర, మార్చి 18 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం నుండి వస్తున్న సబ్సిడీ, ప్రోత్సాహకాలను వినియోగించుకుంటూ డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న యువ రైతు రంజాన్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ అభినందించారు. దామెర మండలం సీతారాంపురం గ్రామంలో రైతు రంజాన్ సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. స్టార్ ఫ్రూట్స్, అంజీర, పనస, వైట్ నేరేడు, ఆపిల్, ఆపిల్ బేర్, జామ తదితర పండ్ల తోటల సాగు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ చేస్తున్న తీరును అభినందించారు. ఈజీఎస్ నుండి నాటు కోళ్ల పౌల్ట్రీ ఫామ్ కోసం రూ. 2.98 లక్షలు మంజూరుయినట్టు రంజాన్ కలెక్టర్ కు తెలిపారు. రంజాన్ ను ఆదర్శంగా తీసుకొని యువ రైతులు ప్రత్యేకమైన పంట పద్ధతులను అవలంబించి ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. మండలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలరాజు, ఎంపీడీవో కల్పన, తహసిల్దార్ జ్యోతివరలక్ష్మిదేవి, ఎంపిఓ కె. వి. రంగాచారి, పిఆర్ ఏఈ సమ్మిరెడ్డి, ఏపీఓ శారద, ఏపిఎం ఝాన్సీ, ఆదర్శ రైతు ఎండి రంజాన్, జిపి సెక్రటరీలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఆదాయం ఇచ్చే ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలి..

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ బ్యూరో, మార్చి 18 (ప్రజాజ్యోతి):** రైతులు తక్కువ నీరు, అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. మంగళవారం కలెక్టరేట్ లో రాష్ట్ర ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు వరి, మొక్కజొన్న పంటల సాగు పైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని, ఈ పంటలకు ఎక్కువ పెట్టుబడి చేయాల్సి వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను, డ్రిప్‌ను ఇస్తుందని.. పంటను కూడా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇతర దేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, అదే మనమే ఆయిల్‌పామ్ సాగు చేస్తే రాబోవు రోజుల్లో ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ఉద్యానవన అధికారి సంగీత లక్ష్మీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగు విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

దానిలో భాగంగానే ఈ సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు వారిని ఆదర్శంగా తీర్చిదిద్ది, ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అలింకో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ,మార్చి 18, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం శివారులోని గుబ్బేట తండా లో దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి. ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ మండల సీనియర్ నాయకులు, బందెల బాలరాజు, ముద్రబోయిన సుధాకర్ చందు రాము,కార్యకర్తలు ,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**– మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేటలో ఘటన**



**మరిపెడ,మార్చి18 (ప్రజాజ్యోతి) :** విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లంపేట గ్రామానికి చెందిన బత్తెం శ్రీను,కళమ్మ దంపతులు వ్యవసాయం కూలీలుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు బత్తెం అజయ్(21) గ్రామంలోనే ఉంటూ విద్యుత్ శాఖలో ప్రయివేటు హెల్పర్ గా మూడేళ్లుగా పని చేస్తున్నట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు. అయితే మంగళవారం ఇంట్లో ఎల్లమ్మ పండగ చేయగా రాత్రి సమయంలో కరెంటు సమస్య రావటంతో చెక్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురైయ్యాడు. వెంటనే స్పందించిన కుటుంబసభ్యులు హుటాహుటిన ఓ ప్రయివేటు వాహనంలో మరిపెడకు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు స్థానికులు తెలిపారు.

## ఈనెల 27 వీరభద్రస్వామి హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి మార్చి 18 ప్రజా జ్యోతి :** ఈనెల 27న తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో హుండీ లెక్కించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత రెండు మాసాల ఉండి లెక్కింపు చేయనున్నట్లు ఆసక్తి గలవారు హుండీకి లెక్కింపులో పాల్గొనగలరని తెలియజేశారు.



శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి వారు

# వామ్మో కొడకండ్లా !

**జనగామ ప్రతినిధి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి సమయానికి సరిగా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రూట్లో బస్సులు వేయాలనే ధ్యాస అధికారులకు లేదని, కనీసం పాలకులకైనా పట్టింపు లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వామ్మో కొడకండ్ల నా ? బస్సులు సరిగా ఉండవు ! ఉన్నవి సమయానికి రావు అనేలా తయారైంది పరిస్థితి. గతంలో కనీసం గంటకు ఒక బస్సు జనగామ, హైదరాబాద్ వెళ్లేందుకు ఉండేది. కానీ ఇప్పుడు ఉదయం 5:30 గంటల నుండి 10 గంటల వరకు గంటకు ఒకటి చొప్పున బస్సులు ఉన్నా 10 గంటల తర్వాత మధ్యాహ్నం మూడున్నర వరకు జిల్లా కేంద్రమైన జనగామ రూట్లో ఒక్కటంటే ఒక్క బస్సు లేదు. దాదాపు ఐదు గంటలపాటు ప్రధాన రూట్లో బస్సు సర్వీసు లేదంటే ఈ రూటుపై అధికారులకు ఉన్న నిర్లక్ష్యం, పాలకులకు ఉన్న పట్టింపు ఏమిటో అ-ర్థం అవుతుంది. ఈ సమయంలో జనగామ, హైదరాబాద్ కు వెళ్లాలంటే ప్రజల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక జనగామ వెళ్లాలంటే మొండ్రాయి చౌరస్తాకు, లేదా వెలిషాల ఎక్స్ రోడ్డు మీదుగా తిరుమలగిరి కి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. అక్కడికి వెళ్తే గాని బస్సులు దొరకవు. ఇక తొర్రూరు రూటులో సైతం సమయానికి బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల వరకు కొడకండ్ల నుండి తొర్రూరు వెళ్లేందుకు ఒక బస్సు లేదు. తిరుమలగిరి వెళ్లేందుకు హనుమకొండ డిపో నుండి మధ్యాహ్నం రెండున్నరకు ఒకటి రాత్రి తొమ్మిదిన్నరకు ఒక సర్వీస్ చొప్పున నడుస్తున్నాయి. ఇక తొర్రూరు నుండి వెలిశాల ఎక్స్ రోడ్ మీదుగా తిరుమలగిరి , మోత్కూర్ హైదరాబాద్ కు 20 నిమిషాలకు ఒక బస్సు చొప్పున ప్రయాణిస్తున్నా ఈ మార్గంలో నడుస్తున్న బస్సులకు వెలిశాల ఎక్స్ రోడ్డు నుండి కొడకండ్ల కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇన్ని సర్వీసులలో కనీసం రెండు సర్వీసులు కూడా కొడకండ్లకు తిరుమలగిరి మోత్కూరు రూటులో కనెక్టివిటీ లేకుండా బస్సులు నడుపుతున్నారంటే ఆర్టీసీ అధికారులకు కొడకండ్ల మండలం ప్రజలపై ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతుంది. ఇక పాలకులకు ప్రయాణికుల అవస్థలు పట్టించుకునే సమయమే లేదు.

**కొడకండ్ల నుండి మోత్కూరు రూట్లో బస్సులు నడపాలి**



తొర్రూరు నుండి హైదరాబాదు రూట్ లో ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు నడుస్తున్నందున తొర్రూరు నాంచారిమదూరు చౌరస్తా, గంట్లకుంట్ల, రంగాపురం, కొడకండ్ల మీదుగా వెలిశాల ఎక్స్ రోడ్డు, తిరుమలగిరి నుండి మోత్కూరు హైదరాబాద్ రూట్ లో బస్సులను నడపాలి. ఈ రూట్లో బస్సులు నడపడం వల్ల ఇటు తిరుమలగిరి మోత్కూరు రూట్ లో హైదరాబాదు వెళ్లేందుకు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది. ప్రయాణికులు పడే ఇబ్బందులు తీరుతాయి.

**జిల్లా కేంద్రమైన జనగామకు గంటకు ఒక బస్సు ఉండాలి :**



వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రమైన జనగామతో పాటు హైదారా బాద్ కు వెళ్లా లంటే సమయానికి బస్సులు లేవు. కొడకండ్లకు పోతే గంటకొక బస్సు అయినా రాదని, ఒకవేళ కొంచెం లేట్ అయితే ఆ బస్సు పోయిందంటే మళ్ళీ ఎప్పుడు వస్తుందో తెలియదు అనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. అందువల్ల కొడకండ్లకు రాకుండా వెలిశాల ముండ్రాయి చౌరస్తాలకు వెళ్లి బస్సులను ఆశ్రయిస్తున్నారు. కావున కనీసం గంటకు ఒక బస్సు అయినా జనగామ, కొడకండ్ల రూటులో నడపాలి.

## స్మశాన వాటికకు సీసీ రోడ్డు మంజూరు.. హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు..

**- ఎమ్మెల్యే చొరవతో ప్రత్యేక నిధులు**

**ఆత్మకూరు, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల కేంద్రంలోని స్మశాన వాటికకు సిసి రోడ్డు మంజూరు అయింది. ఎంతోకాలంగా స్మశాన వాటిక వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరచూపి సీసీ రోడ్డు మంజూరు చేసినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రానికి 30 లక్షల సిసి రోడ్లు మంజూరు చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆత్మకూర్ సబ్ స్టేషన్ ప్రక్కన ఉన్న స్మశాన వాటిక దారి సిసి రోడ్డు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు భయ్యా కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. 30 లక్షల సిసి రోడ్లు ఇచ్చినందుకు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి, ఆత్మకూర్ అభివృద్ధికి ప్రత్యేకంగా చురువ చూపాలని కోరనైనది 30 లక్షల సిసి రోడ్డు ఇచ్చినందుకు ఆత్మకూర్ గ్రామం తరపున ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ,ఆత్మకూర్ మార్కెట్ కమిటీ



డైరెక్టర్ కాడబోయిన రమేష్, యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, ఆత్మకూర మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి కాజా, తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూర రాజేందర్, ఆత్మకూర్ గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన శ్యామ్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి అంధకారంలో.. పగలైతే నీటి కొరత..

- **– ఇస్లావత్ తండాలో ఇప్పటినుండే ఇక్కట్లు..**
- **– ఇక ముందు ఎలా ఉంటుందో దేవుడెరుగు.!**
- **– వెలుగని వీధి దీపాలు**
- **– పనిచేయని చేతి పంపులు**
- **– పట్టించుకోని ప్రత్యేక అధికారులు**

**పర్వతగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అనే నానుడి ఉంది.. కానీ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. సర్పంచ్ ల పదవికాలం ముగియడంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించారు. పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండాలో విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో అంధకారం నెలకొంది. ఇస్లావత్ తండా పరిధిలోని ధరంసోత్ తండా, భూక్యా తండా, మూడు చక్రాం తండా, మూడు బిచార్యి తండా ,మంగళిబోడు తండాలో విద్యుత్ దీపాలు వెలగక చీకట్లో మగ్గుతున్నారు. రాత్రి పూట చీకట్లో ఏదైనా పురుగులు, విషకీటకాలు, పాములు, తేళ్ళు కుడితే ప్రాణాలకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. దీంతో పాటు ఆయా తండాలో ఉన్న చేతి పంపులు (బోర్లు) పనిచేయడం లేదు. ఎండాకాలంలో తీవ్ర నీటి ఎద్దడి కారణంగా స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నుంచి కూడా సక్రమంగా నీరు రావడం లేదు. పర్యవేక్షణ చేయాల్సిన ప్రత్యేక అధికారులు మాత్రం ఉద్యోగ బాధ్యతలు తప్ప, పాలన పరమైన చర్యలు తీసుకోవడం లేదని స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పాటు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కోసం ట్రెజరీ అకౌంట్ లో నయాపైసా కూడా లేదనే చర్చ జరుగుతోంది. ప్రత్యేక అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు. స్థానికంగా ఉండే పంచాయతీ సిబ్బంది తమతమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. గడువు ముంచుకు వస్తున్నా ఇంటి పన్ను వసూలు చేయడం పై దృష్టి సారించడం లేదని



తెలుస్తోంది. ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇన్ చార్జ్ గా కొనసాగుతున్నారు. ప్రత్యేక అధికారి సైతం ఇస్లావత్ తండా గ్రామం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. గిరిజన తండాలు పంచాయతీలుగా మారాయి తప్ప.. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు అయిపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఇస్లావత్ తండా పంచాయతీ పరిధిలోని తండాల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా చేతి పంపులకు మరమ్మతు పనులు చేయించి తాగు నీరు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పూర్తి స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించి ఇస్లావత్ తండా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సబ్ సెంటర్ ను ఖాళీ చేయమనడం సరికాదు



**తొర్రూరు, మార్చి, 18(ప్రజాజ్యోతి):**
తొర్రూరు పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ భవన సముదాయంలో కొనసాగుతున్న హెల్త్ సబ్ సెంటర్ ను ఖాళీ చేయమనడం సరికాదని ఆరోగ్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రం ఎదుట వైద్య, ఆరోగ్య సిబ్బంది నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్ ఇన్చార్జ్, ఎంఎల్ హెచ్ పీ పి. వెన్నెల మాట్లాడుతూ 2018 నుండి పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ భవన సముదాయంలో హెల్త్ సబ్ సెంటర్ కొనసాగుతోందని, అందుబాటులో ఉండటంవల్ల స్థానిక ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు మెరుగ్గా అందుతున్నాయని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో 12 రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఉప కేంద్రాన్ని పల్లె, బస్తీ దవాఖానాగా మార్చడం వల్ల వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. గర్భిణీలు, పిల్లలకు బుధ, శనివారాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, బిపి, షుగర్ ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. నవజాత శిశువులకు, కౌమార వయసు పిల్లలకు, వృద్ధులకు ప్రత్యేక సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రోడ్లు, భవనాల శాఖ భవన సముదాయంలోనే సబ్ సెంటర్ ను కొనసాగించాలని కోరారు. అర్ధాంతరంగా ఇక్కడి నుండి సబ్ సెంటర్ ను మార్చాలంటే వైద్య సేవలు అందించడంలో ప్రజలకు ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బి. శ్రీలత ఆశా కార్యకర్తలు రేణుక, ఎం. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# దూడల మల్లన్నకు ప్రత్యేక పూజలు



**పర్వతగిరి,మార్చి, 18(ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలో శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో ధ్వజ స్థంభ ప్రతిష్ట సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ మనోజ్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చింతపట్ల సోమేశ్వర్ రావు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, రంగు కుమార్, తౌటి దేవేందర్, చిన్న మాధవరావు, వంశి రావు, స్థానిక మాజీ సర్పంచ్ మహేష్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్, మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, బెల్లం బాలరాజు, నాంపల్లి సంపత్, ఆలయ చైర్మన్, స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. 9

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**మరిపెడ,మార్చి, 18(ప్రజాజ్యోతి):**
మరిపెడ మండలం కోట్యా తండా గ్రామ పంచాయితీ పరిధిలోని చౌల తండాకు చెందిన తేజావత్ శ్రావణికి రూ. 60 వేల విలువైన సీఎం రిలీఫ్ చెక్కును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,మండల సీనియర్ నాయకులు భూక్యా వెంకన్న, నాయకులు గండి వీరభద్రం,తేజావత్ నాగు, తేజావత్ లింగన్న,తొట్టి గౌతం తదితరులు పాల్గొన్నారు.

# జలాన్ని ఒడిసిపడదాం

- కొబ్బరి కాయలు కొట్టి ఉపాధి హామీ పనులు ప్రారంభం
- భూగర్భ జలాలు పెంచే లక్ష్యంగా పని చెయ్యాలి
- టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్



**కొడకండ్ల రూరల్, మార్చి 18 (ప్రజాజ్యోతి) :**
ప్రతి నీటిబొట్టును ఇంకించి భూగర్భ జలాలను పెంచాలనే లక్ష్యంతో అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఇంకుడు గుంతలు నిర్మించి భూగర్భ జలాల శాతాన్ని పెంచి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యా మలం చేయాలని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా కొడకండ్ల మండలంలోని బోడోనికు ంట తండా లోని బంజారా కుంట లో మంగళవారం ఉపాధి పనిని మాజీ ఉపసర్పంచ్ రవి, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ సమక్షంలో కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భూగర్భ జలాలు బాగా క్షీణిస్తున్నాయి. ఈ కారణంగా సాగుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. భూగర్భ జలాలు పుష్కలంగా లభిస్తే వేసవిలో విత్తే ఆరుతడి పంటల సాగుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. పైగా బోర్ల ద్వారా పండించే సూక్ష్మ సేద్యం, బిందు సేద్యానికి కూడా ఎలాంటి నీటి ఇక్కట్లు ఉండవు. ఈ నేపథ్యంలో ఇంకుడు గుంతులను పెద్ద ఎత్తున తవ్వి నీటి ఇక్కట్లు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. సాగు నీరు అందక పోవడంతో వేసవిలో చుట్టుపక్కల ఉన్న పంట పొలాలంతా ఎండిపోతు న్నారు. తద్వారా అన్నదాతలు తీవ్రంగా తీవ్రంగా నష్టపోతున్నారు. సాగు చేయాలంటేనే భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంకుడు గుంతల పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. డ్రైన్లు లేని ప్రాంతాల్లో అధికంగా నిర్మాణాలు ఎక్కడైతే డ్రైన్ల నిర్మాణాలు ఇప్పటి వరకు చేపట్టలేదో ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా గుంతలు తవ్వాలని టార్గెట్‌గా పెట్టుకున్నమ న్నారు. భూగర్భ జలాల శాతం పెంచే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇంకుడు గుంతలు కావాలి అనుకునే రైతులు దరఖాస్తులు ఇస్తే వారంలో పనిని శాంక్షన్ చేపిస్తామని భాస్కర్ అన్నారు.

# ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**రఘునాథపల్లి, మార్చి, 18(ప్రజాజ్యోతి):**
రఘునాదపల్లి మండలం ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుందని కార్పొరేట్ స్థాయిలో విద్యను పేదలకు అందించాలనే దృఢ నిర్ణయంతో ఉందని అన్నారు . విశిష్ట అతిథి 5 %జు% వ్యవస్థాపకుడు కేశిపెద్ది నర్సింహారాజు మాట్లాడుతూ సరైన పేరెంటింగ్ ఎబిలిటీ లేక పోవడం వల్ల సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులలో రీడింగ్ సామర్థ్యం తగ్గిపోతుందని దానిని అధిగమించాలని అన్నా రు . పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల భయం పోవడానికి టిప్స్ వివరించారు . ఖిలాషాపూర్ లో ప్రముఖ వైద్యుడు రమేష్‌బాబు సత్యసాయి సేవ సమితి సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లను అందించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ డిప్యూటీ డిఈవో మంగు జీవన్ , మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ , అంజిరెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బూరుగు లావణ్య, పెండ్లి మల్లారెడ్డి, యాదవరెడ్డి సమన్వయకర్తలు సరాబు శ్రీనివాసులు శ్రీనివాస్ రెడ్డి , పంచాంక్షరీ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ సోమన్న పాల్గొన్నారు . ప్రవీణ్ కుమార్ ,కళావతి ఆధ్వర్యంలో విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి . 23

# 42 శాతానికి బీసీ బిల్లు ఆమోదం

- నరసింహులపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలభిషేక కార్యక్రమం




**నరసింహులపేటమార్చి, 18(ప్రజాజ్యోతి):**
బీసీ రిజర్వేషన్ల సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏడాదిలోగా బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణను పూర్తి చేస్తామని, నరసింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అన్నారు. మంగళవారం అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చర్చ జరిపిన సందర్భంగా 42 శాతానికి ఆమోదం తెలిపిన అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఉపముఖ్యమంత్రి బట్టి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నరసింహుల పేట మండల కమిటీ ఆధ్వర్యంలో నరసింహులపేట చౌరస్తాలో కార్యకర్తలతో కలిసి రమేష్ పాల్గొని పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారు. మేం బాధ్యతలు చేపట్టగానే 4 ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టాం. కులసర్వేలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని. తెలంగాణ సమాజం బలహీన వర్గాలకు రిజర్వేషన్ల విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నారని సందేశం ఈ సభ ద్వారా పంపించాలను కున్నాం. ఇందుకు సహకరిస్తున్న అందరికీ ధన్యవా దాలు. బీసీ రిజర్వేషన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపించింది. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచేందుకు గత ప్రభుత్వం గవర్నర్ కు పంపిన ప్రతిపాదనను ఉపసంహరించుకుని కొత్త ప్రతిపాదన పంపించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.... ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రామకృష్ణ గ్రామ కార్యదర్శి దోమల యాదగిరి జిల్లా యువజన నాయకులు చిర్ర సతీష్‌గౌడ్ యూత్ కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ మండల యూత్ ఉపాధ్యక్షులు నాగబల్లి ముఖేష్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్ ఎరనాగి రమేష్, కొంపెల్లి యకయ్య దూరు యాకయ్య, ఎర్ర రవి, పెద్ద నముల యకన్న రావుల యాకన్న రాములు సురబోయిన మల్లయ్య ఐలయ్య మధు ఉప్పలయ్య వెంకన్న అనీలు మల్లయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు. 25

# శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న 'పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ బృందం'..



**సంగెం,గీసుగొండ,మార్చి, 18 (ప్రజాజ్యోతి):**
మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పరకాల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులందరూ దర్శించుకోవడం జరిగింది. సభ్యులందరికీ దేవస్థానం చైర్మన్ కడారి రాజు యాదవ్ డైరెక్టర్,మండల నరేష్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరామ్,మర్రి క్రాంతి,పరకాల మండల అధ్యక్షులు దొమ్మటి కృష్ణ కాంత్,ఆత్మకూర్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్,యూత్ కాంగ్రెస్ నాయకులు మంద వెంకటేష్,జన్ను నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సెల్ ఫోన్ కాంతులతో దహన సంస్కారాలు..

**- అధికారుల నిర్లక్ష్యంతో ఆఖరి ఘట్టానికి ఇబ్బందులు పడ్డ ప్రజలు**



**పర్వతగిరి, మార్చి, 18(ప్రజాజ్యోతి):** జిల్లా పంచాయతి అధికారి ఆదేశాల మేరకు ఈనెల 10న పర్వతగిరి మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ పర్వతగిరి, దౌలత్ నగర్, మల్యా తండా.. వైకుంఠ ధామాలను సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులతో కలిసి సందర్శించి.. పారిశుధ్యం, నీటివసతి, విద్యుత్.. వసతులు కల్పించాలని ఆదేశించిన విషయం తెలిసినదే. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మరణించిన సందర్భంగా సాయంత్రం దాదాపు 7 గంటల సమయంలో దహన సంస్కారాలను చరవాణి వెలుగులతో నిర్వహించారు. విద్యుత్తు సౌకర్యం లేనందున అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు వహిస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ డిప్యూటీ సీఎం, ప్రస్తుత స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సొంత గ్రామంలో ఈ విధంగా ఉందంటే మిగతా గ్రామాలలో ఏ విధంగా ఉంటుందోనని వచ్చిన బంధువులు ముక్కు మీద వేలు వేసుకొని ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. అనంతరం చెరువులో స్నానాలు చేయాలంటే అనుకోని ప్రమాదం జరిగితే ఎలా అని భయభ్రాంతులకు గురై స్నానాలు చేయడానికి నానా ఇబ్బందులు పడ్డారు. బాగా చీకటి అవడంతో మెట్ల దగ్గర కానీ దిగే దగ్గర గాని జారిపడి ప్రమాదం సంభవిస్తే బాధ్యులు ఎవరు వహిస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తున్న ఇలాంటి అధికారులను తక్షణమే బదిలీ చేయాలని గ్రామస్తులు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు.



# రెండవ రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు




**మరిపెడ,మార్చి, 18(ప్రజాజ్యోతి):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్,3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఇరుగురవి,ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ అధ్యక్షులు బాషిపంగు వీరబాబు,మరిపెడ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న,సంఘం నాయకులు ఎడెల్లి వెంకన్న, రంగన్న,తప్పెట్ల వెంకన్న, భాషిపంగు నాగరాజు, తప్పెట్ల సైదులు,మంద వెంకన్న,సీత వెంకన్న, వంగూరి బాబు,బాషిపంగు వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలి..!

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ**



**సంగెం,మార్చి, 18(ప్రజాజ్యోతి):** మాలల కుట్రల వర్గీకరణ పై ఎత్తులు చివరి క్షణం వరకు కూడా అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని,మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ అన్నారు.మంగళవారం రోజున మండల కేంద్రంలో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష నేటికీ ఏడవ రోజు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై దీక్ష ప్రారంభించి మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడుతున్నట్లు కనిపిస్తున్న లోపల ఎస్సీ వర్గీకరణ ఆపాలనే డిమాండ్ ప్రధానంగా మాలలకు ఉన్నదని ఎస్సీ కులాల జనాభా మళ్ళీ గణన చేయాలని ఏకసభ్య కమిషన్ నివేదిక అమలు చేయొద్దని ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా లేదని రాజ్యాంగ విరుద్ధమని కమిషన్ను రద్దు చేయాలని అంతిమంగా వర్గీకరణ ఆపాలని మాలల ప్రజాప్రతినిధులు మాల నాయకులు డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతున్నారని అన్నారు. వీళ్ళ ఒత్తిడి వల్లే ఇన్ని రోజులుగా జాప్యం జరిగింది వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు యుద్ధంలో ఉండాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ మీద ఉన్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో....ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరు రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు గాలి రాజేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎల్గూర్ రంగంపేట గ్రామ అధ్యక్షులు ఇమ్మడి అఖిల్ మాదిగ,చాతాళ్ళ చరణ్ మాదిగ,ఇమ్మడి రాజశేఖర్ మాదిగ,గుండు రవీందర్,మున్నూరు కాపు వేల్పుల ఎల్లయ్య మాదిగ,వేల్పుల నరసయ్య మాదిగ,కలకోట్ల ప్రతాప్ మాదిగ,గుండెటి రాజకుమార్ వరకాల చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ జిల్లా కమిటీ సర్వ సభ్య సమావేశం



**వరంగల్ బ్యూరో, మార్చి, 18 (ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రంథాలయ పర్సన్ ఇంచార్జీ మరియు అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ జిల్లా కమిటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించడమైనది. ఈ కమిటీ తీర్మానంలో 2025-2026 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ఆమోదం పై తీర్మానం జరిగింది. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ మరియు గ్రంథాలయ పర్సన్ ఇంచార్జీ జి. సంధ్య రాణి మాట్లాడుతూ.. జిల్లాలోని 16 గ్రంథాలయాల అభివృద్ధి మరియు అవి పని చేస్తున్న తీరు కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ సర్వ సభ్య సమావేశంలో జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి శకుజాదేవి జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా పంచా యితీ శాఖ అధికారి కల్పన,వయోజన విద్యాశాఖ అధికారి రమేష్ రెడ్డి, అదనపు పౌర సంబంధాల అధికారి ప్రేమలత జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. 27

# "మల్లన్న పట్నాలు"..ను తిలకించిన డాక్టర్ కాళిప్రసాద్



**సంగెం,మార్చి, 18(ప్రజాజ్యోతి):** మండలంలోని వెంకటాపురం గ్రామంలో బిజెపి మండల నాయకులు న్యాల రమేష్ యాదవ్ కుటుంబ సభ్యులు పట్నాలు వేసుకోగా మంగళవారం రోజున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ హాజరై పట్నాలను తిలకించారు. అనంతరం కుటుంబసభ్యులు డాక్టర్ కాళీప్రసాద్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,మాజీ ఎంపిటీసీ యాదగిరి రావు,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు సాయికృష్ణ,మాజీ మండల అధ్యక్షులు నరహరి సమ్మిరెడ్డి,పవన్,శ్రవణ్,రాజు,అజయ్, నాగరాజు, యశ్వంత్,తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో బలవన్మరణం



**వెంకటాపురం,మార్చి, 18(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో ఒక వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బెస్తగూడెం గ్రామానికి చెందిన రామెళ్ల సతీష్(39) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ సంవత్సరం మూడు ఎకరాల మిర్చి పంట సాగు చేయగా సరైన సమయంలో కూలీలు దొరకక మిర్చి నేల రాలిపోయి పంట నష్టం జరుగుతుండడంతో గత 15 రోజుల నుంచి మద్యం అధికంగా సేవిస్తూ ఇంట్లో వారు చెప్పిన వినకుండా తాగి తిరుగుతూ,సోమవారం సుమారు ఎనిమిది గంటల సమయంలో మిరప చేను దగ్గరకు వెళ్లి పంటను చూసి మనస్థాపానికి గురై గుర్తు తెలియని పురుగుల మందు తాగి తొమ్మిదిన్నర గంటల సమయంలో ఇంటికి వచ్చి వాంతులు చేసుకుంటుం డగా,గమనించిన కుటుంబ సభ్యులు అతడిని వెంటనే వెంకటాపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో చనిపోయాడని మృతుని సోదరుడు రామెళ్ల శ్యామసుందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై వివరించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.

# "రాజీవ్ యువ వికాసం"..తో యువతకు బాసట..!



**సంగెం,మార్చి, 18(ప్రజాజ్యోతి):** బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ యువతీ, యువకు లకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తున్నదని ఈ పథకాన్ని ప్రతి ఒక్క యువత సద్వినియోగం చేసుకో వాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ అన్నారు. యువ తకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయం చిందని అన్నారు. మండలంలో ఉన్న బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథకం అమలు చేయనున్నారని తెలిపారు. యువతీ యువకులు స్వయం ఉపాధిగా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

## అత్యాచారం కేసులో జైలు శిక్ష



**మహాముత్తారం,మార్చి 18. ప్రజాజ్యోతి**
అత్యాచారం కేసులో నేరస్తునికి 10 సంవత్సరాల ఆరు నెలల కఠిన కారాగార జైలు శిక్ష మరియు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మహబూబ్ పల్లికి చెందిన అరేనేని నరేష్ (30) 2015 సంవత్సరంలో మండలానికి చెందిన ఒక వివాహిత స్త్రీని అత్యాచారం చేశాడు. అప్పుడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు నరేష్ పై కేసు నమోదు చేశాడు. కాటారం సీఐగా ఉన్న మహేష్ దర్యాప్తు పూర్తి చేయగా ఈ కేసులో పి పి శ్రీనివాస్ తన వాదనలు వినిపించగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్ట్ న్యాయమూర్తి పి నారాయణ బాబు మంగళవారం ముద్దాయికి 10 సంవత్సరాల ఆరు నెలల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ముద్దాయిని చర్లపల్లి జైలుకి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖారె సమర్థవంతంగా దర్యాప్తును నిర్వహించిన అధికారులను మరియు కోర్టులో సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి శిక్ష పడే విధంగా కృషిచేసిన కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డిని కాటారం సిఐ నాగార్జున రావును స్థానిక ఎస్సై మహేందర్ కుమార్ మరియు కోర్టు సిబ్బందిని అభినందించారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



**మరిపెడ,మార్చి, 18(ప్రజాజ్యోతి):**
ఆర్ బి ఎస్ కే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆధ్వర్యంలో మరిపెడ మండలం లో ఉన్న ప్రభుత్వం పాఠశాల రెసిడెన్సీ స్కూల్ లో చదువుతున్న 8,9 మరియు 10 వ తరగతి విద్యార్థి ని విద్యార్థులకు కంటి పరీక్షలు గత నెలలో చేయడం జరిగింది. దృష్టిలోపం ఉన్న పిల్లలకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు. బుధవారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో డాక్టర్ రవి ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా మోడల్ స్కూల్, మరిపెడ బాలుర పాఠశాలలో, కేజీబీవీల లో మొత్తం 22 మంది విద్యార్థుల కు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ సి ఓ స్వరూప,డాక్టర్ సౌజన్య,డాక్టర్ వెంకన్న,ప్రిన్సిపాల్ దయాకర్,ఏఎన్ఎం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. 8

## బీసీ బిల్లు ఆమోదం అభినందనీయం

**- ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**మరిపెడ,మార్చి, 18(ప్రజాజ్యోతి):**
42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు,మండల నాయకుడు బోర గంగయ్య, మైనార్టీ నాయకులు మహమ్మద్ అఫ్సర్,మాజీ ఎంపీటీసీ ఉప్పలయ్య,గడ్డం వెంకట్ రెడ్డి, కొండం దశరథ,మాలోతు బికు నాయక్,అల్వాల ఉపేందర్,గంధసిరి బిక్షపతి, బుచ్చిబాబు,శరత్,కొండయ్య, భూక్య వెంకన్న,గౌతం,లింగన్న, పాల్గొన్నారు. 12

# కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి**



**గణపురం మార్చి, 18(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దళిత ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని అగ్ర కులస్తులకు పెద్దపీట వేసిందని దళితులను సేవకులుగా చూసిన నీచమైన పార్టీ కాంగ్రెస్ పార్టీఅని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో దళిత నాయకులకు సరైన గౌరవం లేదని, ఇప్పటివరకు మాదిగ కులస్తులకు ఒక్క మంత్రి పదవిని కూడా ఇవ్వకుండా దళితులను అవమానించిందనిఅన్నారు. దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అమర్యాదగా మాట్లాడింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పీకర్ పై ఏకవచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని, ఈ సస్పెన్షన్ అక్రమం, అన్యాయం అని అన్నారు. సభాసంప్రదాయాలు ఎక్కడ కూడానూ ఉల్లంగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు ఇదే నిదర్శనమని అదే విదంగా దళితులపట్ల గాని దళిత ప్రజా ప్రతినిధుల పట్ల గాని అనుచితంగా అమర్యాదగా మాట్లాడింది కాంగ్రెస్ పార్టీ అని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇంకా మా బిఆర్ఎస్ పార్టీ మీద ఏడవడం ఎందుకని ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి మేము ఇంకా ప్రతిపక్షాల్లోనే ఉన్నామనే భ్రమలో కాంగ్రెస్ పార్టీ ఉందని వారు విమర్శించారు. అలాగె జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఆయన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలి..!

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ**



**సంగెం,మార్చి, 18(ప్రజాజ్యోతి):**
మాలల కుట్రల వర్గీకరణ పై ఎత్తులు చివరి క్షణం వరకు కూడా అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని,మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష నేటికీ ఏడవ రోజు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై దీక్ష ప్రారంభించి మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడుతున్నట్టు కనిపిస్తున్న లోపల ఎస్సీ వర్గీకరణ ఆపాలనే డిమాండ్ ప్రధానంగా మాలలకు ఉన్నదని ఎస్సీ కులాల జనాభా మళ్ళీ గణన చేయాలని ఏకసభ్య కమిషన్ నివేదిక అమలు చేయొద్దని ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా లేదని రాజ్యాంగ విరుద్ధమని కమిషన్ను రద్దు చేయాలని అంతిమంగా వర్గీకరణ ఆపాలని మాలల ప్రజాప్రతినిధులు మాల నాయకులు డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతున్నారని అన్నారు. వీళ్ళ ఒత్తిడి వల్లే ఇన్ని రోజులుగా జాప్యం జరిగింది వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు యుద్ధంలో ఉండాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ మీద ఉన్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో....ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరు రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు గాలి రాజేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎల్గూర్ రంగంపేట గ్రామ అధ్యక్షులు ఇమ్మడి అఖిల్ మాదిగ,చాతాళ్ళ చరణ్ మాదిగ,ఇమ్మడి రాజశేఖర్ మాదిగ,గుండు రవీందర్,మున్నూరు కాపు వేల్పుల ఎల్లయ్య మాదిగ,వేల్పుల నరసయ్య మాదిగ,కలకోట్ల ప్రతాప్ మాదిగ,గుండెటి రాజకుమార్ వరకాల చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# రాజలింగమూర్తి హత్య కేసులో ప్రధాన నిందితుడు హరిబాబుతో పాటు మరో ఇద్దరికి రిమాండ్

**- వివరాలు వెల్లడించిన భూపాలపల్లి సిఐ**



**భూపాలపల్లి బ్యూరో మార్చి, 18 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత నెలలో జరిగిన రాజలింగమూర్తి హత్య కేసులో ప్రధాన నిందితుడు కొత్త హరిబాబు ను భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా హరిబాబు పారిపోవడానికి సహకరించిన ములుగు జిల్లాకు చెందిన వట్టే రమణయ్య, రమ లను కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఢిల్లీ, జైపూర్ ,ఆగ్రా తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి చివరికి నిందితుని ఆచూకీ తెలుసుకొని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. ఇప్పటికే అరెస్టు అయిన నిందితులను మళ్లీ పోలీస్ కస్టడీ తీసుకొని పూర్తిస్థాయిలో విచారించిన అనంతరం వివరాలు పూర్తిస్థాయిలో వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సంకేతాల బోర్డులను ఏర్పాటు చేసిన పోలీసులు




**దేవరుప్పుల మార్చి, 18 (ప్రజాజ్యోతి):**
జనగామ-సూర్యాపేట హైవే పై ప్రమాదాలను నివారించేందుకు దేవరుప్పుల మండలం ధారావత్ తండాలో ట్రాఫిక్ సంకేతాల బోర్డులను సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో 9చోట్ల ట్రాఫిక్ సంకేతాల బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు రోడ్డు నియమనిబంధనలు పాటిస్తూ.. వాహనాలను నడపాలన్నారు. ఎస్ఐ సృజన్ తదితరులున్నారు. 37

# రాజీవ్ యువ వికాస పథకంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులకు అవకాశం కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

**భూపాలపల్లి బ్యూరో మార్చి, 18(ప్రజాజ్యోతి):** మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ పత్రిక ప్రకటన ద్వార రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం అమలు చేస్తున్న తరుణంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులు చాలామంది ఉన్నారని వారిని కూడా పరిగణలోనికి తీసుకొని వారికి ఉపాధి అవకాశం కల్పించాలని రేషన్ కార్డు లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఓ మంచి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చాలామంది యువత పెళ్లిళ్లు చేసుకుని పిల్లలు ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పేరుతో నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పిస్తున్న రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువతను కూడా గుర్తించి రాజీవ్ యువ వికాస పథకం కింద అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# ఈనెల 20న రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం

**-రైతులకు పంట నష్టపరిహారం రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్**



**దేవరుప్పుల మార్చి, 18(ప్రజాజ్యోతి):** దేవరుప్పులలో బీఆర్ఎస్ నేతలు మంగళవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాగునీరు లేక ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న దేవరుప్పులలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, బీఆర్ఎస్ నేతలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు శాపంగా మారిందన్నారు. పంటలకు నీళ్లు ఇప్పించాల్సిన ఎమ్మెల్యే అమెరికా పర్యటనలో తిరుగుతూ.. రైతులని పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో ఎండాకాలంలో కూడా చెరువులు నిండి మత్తడి పోసిన రోజులు నుండి నేడు పంటలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితికి వచ్చిందని ఆరోపించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, సీనియర్ నాయకులు ఈదునూరి నర్సింహా రెడ్డి, జెర్రిపోతుల సాయిలు, కారుపోతుల భిక్షపతి, గొడుగు మల్లికార్జున్, కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, తీగల సత్తయ్య, ఆనంతోజు కృష్ణమూర్తి, ఏల సుందర్, గండి పెల్లి యాకయ్య, జోగు సోమనర్సయ్య, కుతాటీ నర్సింహులు, ఈరసరపు ఆగేశం, చింత యాదగిరి, సోమయ్య, చిలుపురం సోమయ్య, నల్ల ఉమేష్, బానోత్ రాజన్న, మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, కారుపోతుల గిరి, బాస్వ వెంకన్న, తాటిపెల్లి మహేష్, జనగామ సంతోష్, లోడంగి వెంకటేష్, మండల యూత్ ప్రెసిడెంట్ బానోత్ నవీన్ నాయక్, ఎస్సి సెల్ విభాగం మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, గుండె రమేష్, అరుణ్, శ్రీనివాస్, వేణు, శేఖర్, యాకస్వామి పాల్గొన్నారు.

# న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి




**వెంకటాపురం,మార్చ్18 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాయనున్నట్లు గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మంగళవారం పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం కేంద్రంగా ఆదిమ జాతుల కోసం న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంత చట్టాలు,జీవోలు ప్రతి ఆదివాసి యువకులు తెలుసుకోవాలంటే ఖచ్చితంగా లా చదవాల్సిన అవసరం ఉందని,మన ప్రాంత చట్టాల కోసం ప్రభుత్వాలతో కొట్లాడి మన రిజర్వేషన్లు పొందే దిశగా ముందుకు పోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ బిడ్డలను విద్యకు దూరం చేస్తూ చట్టాలను జీవోలను మనకు తెలియనివ్వకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. త్వరలో హైద్రాబాద్ ఇందిరా పార్క్ లో భారీ ఎత్తున ధర్నా చేపడతామని,ఈ ధర్నాకు ఆదివాసీ ప్రజా సంఘాలు,ప్రజా ప్రతినిధులు, మేధవులు ,యువత,మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# స్థాయిని మరిచిపోయి సవాళ్లు విసురుడం సిగ్గు చేటు



**ములుగు జిల్లా బ్యూరోమార్చి, 18(ప్రజాజ్యోతి):** స్థాయిని మరిచిపోయి సవాళ్లు విసురుడం సిగ్గు చేటని,మీతో చర్చకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అవసరం లేదు.మీస్థాయికి మా పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చాలని మంత్రి సీతక్క పిఆర్ఓ బొమ్మకంటి రమేష్ విమర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. 15 నెలల రేవంత్ రెడ్డి పాలనలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,500కే గ్యాస్ సిలిండర్,ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల రూపాయలు,రైతును రాజును చేయాలనేలక్ష్యంతో ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ,వరి వేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్ పాలనను తలదన్నే రీతిలో వరి ధ్యానాన్ని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో జమ చేసిందని,ప్రతి క్వింటాకు 500 బోనస్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. 55 నియోజక వర్గాలలో రూ. 11వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి ఇప్పటికే 53వేలు ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం ఏడాదికి ఎకరానికి రూ. 12 వేల రూపాయలు అందిస్తూ రైతు భరోస, మొట్టమొదటి సారి భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ. 12 వేలు రూపాయలు అందిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు పంపిణీ,ఇందిరమ్మ ఇండ్లు పేదలను ఆదుకునే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంటే కళ్ళు ఓర్వని బిఆర్ఎస్ నాయకులు వాళ్ళ స్థాయిని మర్చిపోయి మంత్రి సీతక్కపైన,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పైన అవాకులు చెవాకులు పేలడం సిగ్గుచేటని విమర్శించారు. 10 ఏండ్ల కేసిఆర్ పాలనలో రైతుల చేతులకు బేడీలు వేసి దళితులను చిత్రహింసలు పెట్టిన సంగతి ప్రజలందరికీ తెలుసని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగి రాష్ట్ర మంత్రిగా సీతక్క బాధ్యతలు తీసుకున్న నాటి నుండి ములుగు నియోజక వర్గం అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయని అన్నారు. ములుగు గిరిజన సెంట్రల్ యూనివర్శిటీ,మెడికల్ కళాశాల,ములుగు జిల్లా కేంద్రంలో నూతన బస్ స్టాండ్,నర్సింగ్ కళాశాల, ఇంటిగ్రీడెడ్ కళాశాల, ఏటూరునాగారంలో బస్ డిపో,సుమారు 180 కోట్ల రూపాయలతో పంచాయితీ రాజ్,ఆర్ అండ్ బి శాఖల నుండి బిటి రోడ్లు,సిసి రోడ్లు డ్రైనేజీలు అంతర్గత రోడ్లు,గ్రామగ్రామాన బస్ సౌకర్యం,ఇందిరమహిళా శక్తి క్యాంటీన్లు,సోలార్ ప్లాంట్లు,మహిళాసంఘాలకు ఆర్టీసీ బస్సులు ఇప్పించి వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు విసుగెత్తి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అది మరిచిపోయి కారు కూతలు కూయడం కాకుండా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడటం మంచిదని హితవు పలికారు.

# గుండెపోటుతో సింగరేణి కార్మికుడి మృతి



**గణపురంమార్చి, 18(ప్రజాజ్యోతి):** బస్వరాజు పల్లి సమీపంలోని 8 ఇంక్ లైన్ గనిలో పనిచేస్తున్న సింగరేణి కార్మికుడు నూనె వెంకటేష్ (33) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందాడు. సహచర కార్మికుల కథనం ప్రకారం సోమవారం రెండవ షిఫ్టులో విధులు ముగించుకొని పది గంటల అనంతరం వాహనాల షెడ్డు వద్దకు వచ్చిన వెంకటేష్ అస్వస్థతకు గురికావడంతో గని ప్రాంగణంలో ఉన్న అంబులెన్స్ లో వెంటనే అతన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతని పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు.

# లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కొడకండ్ల రూరల్ మార్చి, 18(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ పంపిణీ చేశారు. మండలంలోని కడగుట్ట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మహేష్ నాయక్ చేతులు మీదుగా భూక్యా శ్రీను నాయక్ తండ్రి అయిన బిచ్య నాయక్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందని అన్నారు. అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్‌తోపాటు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య,సిఎం తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి నాయక్ పాల్గొన్నారు. 35

# ప్రభుత్వం విద్యార్థుల్ని చూసి భయపడుతుంది..

**-ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత జున్నరాజు యాదవ్**



**సంగెం,మార్చి, 18(ప్రజాజ్యోతి):** దేశ స్వాతంత్ర్యం కోసం వందేమాతర ఉద్యమం మొదలుకొని..విప్లవోద్యమాలకి అనేక ప్రజా ఉద్యమాలకి ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి గుండెకాయలా ఉండి దేశంలోనే గొప్ప చరిత్ర,పేరు ప్రతిష్ఠలు కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు,ధర్నాలు చేయకుండా సర్క్యులర్ లు తీసుకరావడాన్ని,రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలనను నిరసిస్తూ మంగళవారం రోజున అసెంబ్లీ ముట్టడిస్తారనే అనుమానం ఉన్న నేపథ్యంలో విద్యార్థి నాయకులను అక్రమ అరెస్ట్ లు చేయడం అప్రజాస్వామికమని దీన్ని విద్యార్థి సంఘాలు తెలంగాణా సమాజమంతా తీవ్రంగా ఖండించాలని విద్యార్థి నాయకులు జున్న రాజు యాదవ్,పెండ్లి పురుషోత్తంరెడ్డి, పోషాల ప్రవీణ్ గౌడ్,పిలుపునిచ్చారు. తెల తెల వారు ఉండగానే పోలీస్ లు ఇంటి నుండి విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకోవడం దుర్మార్గ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు..ప్రభుత్వం విద్యార్థుల్ని చూసి భయపడుతుందని..అనేక మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అపసవ్య దిశగా పయనిస్తుందని,బీఆరెస్ పార్టీ నాయకులకు అసభ్య పదజాలంతో దూషిస్తూ కేసీఆర్ ని మార్చురీకి పంపిస్తాం అని రేవంత్ రెడ్డి మాట్లాడటం అమానవీయమని ..రాష్ట్రంలో విద్యాశాఖకి ప్రత్యేక మినిస్టర్ ని నియమించాలని..గురుకులాల్లో జరుగుతున్న మరణ మృందంగాలని ఆపాలని..రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని,ప్రభుత్వ హాస్టళ్లలో వసతుల్ని మెరుగుపరచాలనీ, స్కాలర్ షిప్ లు,ఫీజు రియాంబర్స్మెంట్ లకు నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.

## మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

**-బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ**



**భూపాలపల్లి బ్యూరోమార్చి, 18(ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వర్గీకరణ బిల్లు పెట్టినందుకు మందకృష్ణ మాది ఆదేశాలతో బానసంచ పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలు పోరాడి వర్గీకరణ చట్టబద్ధత కల్పించే అంతవరకు అలుపెరగని దీక్షతో మాదిగ జాతిని గెలిపించిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పూలమాలవేసి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు బీసీ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**దేవరుప్పుల మార్చి, 18(ప్రజాజ్యోతి):**
దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎంఈఓగా ఎం.యోగ్య, హెచ్ఎంగా ఎల్.ఇంధేష్, అధ్యాపకులుగా రాజేశ్వరి, ప్రవళిక, స్వాధిక, సౌమ్య, రిషి కేశవ్ బాధ్యతలు వహించారు. ప్రథమ బహుమతి జి.రాజేశ్వరి, ద్వితీయ బహుమతి స్వాధికలు సాధించారు. ప్రధానోపాధ్యాయులు నల్ల లలిత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించి వారిలో సృజనాత్మకతని పెంచి బాధ్యత గల భావి పౌరులుగా తయారయ్యేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. పాఠశాల సిబ్బంది ఆర్.సుర్జీత్, ఎల్.జీవన్, అంగన్‌వాడి టీచర్లు విజయ, రజిత, చైర్మన్ శ్యామల, ఆయాలు లచ్చమ్మ, స్వరూప, అంజమ్మ, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులున్నారు.

## మృతునీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి, 18(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలో ఐత మల్లేష్, ఐత లక్ష్మణ్ ల సోదరుడు ఐత వెంకన్న ఇటీవల మరణించగా, వారి ఇంటికి వెల్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు మైసా వెంకటేశం అయిత విష్ణు, అయిత రామచంద్ర, అయిత సుధాకర్ మల్లేష్ ,లక్ష్మణ్ ,మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# దర్గాలో జరిగే అవినీతి అక్రమాలపై అందరికీ ఫిర్యాదు

**- కోట్లు విలువ చేసే భూములను ఆక్రమించుకుంటే ఎందుకు బహిర్గతం చేయలేదో..?**
**- అన్నారం షరీఫ్ లో జరిగే అన్ని రకాల దోపిడీలను అరికట్టాలి..**
**- బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు డిమాండ్**



**పర్వతగిరి, మార్చి, 18 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలోని యాకూబ్ షావలి దర్గాలో జరిగే అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ గ్రామంలోని యాకోబు షావలి దర్గాలో భారీ మొత్తంలో టెండర్లు వేసి గ్రామంలో పార్టీలకు అతీతంగా వాటాలుగా వేసుకొని, సుదూర ప్రాంతాల నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో, కుల మతాలకు అతీతంగా వచ్చే భక్తులను పిండి వచ్చిన లాభాలను పంచుకుంటూ భక్తులను సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. దర్గాలో సీ.సీ కెమెరాలు పెట్టి కేవలము కాంట్రాక్టర్ మాత్రమే నిర్వహిస్తే ఎలాంటి దోపిడీ జరగదని తెలిపారు. ఇదే యాకూబ్ షావలి దర్గాకు సుధూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ?200 విలువగల కోడితో కందూరుకు చేస్తే ?2000 రూపాయల ఖర్చు వస్తుందని దీనిలో అన్ని పార్టీల వారికి వాటాలు ఉన్నాయని ఆరోపించారు. కేవలం తల వెంట్రుకల కుంభకోణం గురించి హైదరాబాద్ లోని వక్ఫ్ బోర్డు, వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలోని గ్రీవెన్స్, స్థానిక మండల తహసిల్దార్ కార్యాల యంలో ఫిర్యాదు చేసినారని, కోట్లు విలువ చేసే భూములను ఆక్రమించుకుంటే ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు?. ఏది ఏమైనా అన్నారం షరీఫ్ దర్గాలో జరిగే అన్ని రకాల దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పేరుకు మాత్రమే అది ముస్లింల పవిత్ర దర్గా అని, కానీ అక్కడికి అన్నీ మతాలవారు వస్తుంటారని అక్కడ జరిగే అవినీతి, అక్రమాలు, మోసాలు, దౌర్జన్యాలు చెప్పలేకుండా ఉంటాయని ఆరోపించారు. అలాగే అన్నారం షరీఫ్ లో గతంలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన, ప్రస్తుతము మరికొంతమంది కూడా భూకబ్జా చేస్తున్నారని ఆరోపించారు. భూ కబ్జా చేసేవారు కూడా ఎస్సీ, ఎస్టీలు కాదని అగ్రకులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, పలుకుబడి ఉన్న వారు మాత్రమే ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని సంబంధిత అధికారులు ఇప్పటికైనా అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను జంగిలి బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, సోమారం గ్రామ మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## తాను నాయక్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**-తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) పిలుపు**




**మరిపెడ,మార్చి, 18(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండె పుడి తండాలో బుధవారం తెలంగాణ గిరిజన సంఘం సమావేశం బానోత్ రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ నేటి యువత తాను నాయక్ స్ఫూర్తితో ఉద్యమాలలో పాల్గొని గిరిజనుల హక్కుల కోసం ,ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు .తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, భూస్వాములు,పెత్తందారుల దౌర్జన్యాలు ,ఆగడాలకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం చేసి గడగడ లాడించిన పోరాట యోధుడు తాను నాయక్ అని అన్నారు .మార్చి 20న తాను నాయక్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు తండాలలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గుగులోతు శంకర్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్,అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల కిడ్నాపింగ్ ముఠా అరెస్ట్.

**-బాలికని కిడ్నాప్ చేసి వ్యభిచార రొంపి లోకి దించడానికి ప్రయత్నం చేసిన ముఠా అరెస్ట్..**





**వరంగల్ బ్యూరో, మార్చి 18 (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరంలో సంచలనం సృష్టించినటువంటి మైనర్ బాలిక కిడ్నాప్ కేసును మిల్స్ కాలనీ పోలీసులు చేదించి.. మంగళవారం నిందితులను అరెస్టు చేయడం జరిగినది. కేసు వివరాలు తెలిపారు. ఈనెల 11వ తేదీన సాయంత్రం సమయంలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిదిలోని ఒక మైనర్ బాలిక మిస్సింగ్ అయినదని పిర్యాదు రాగా కేసు నమోదు చేసి విచారణ చేసి కిడ్నాప్ గురి కాబడిన మైనర్ బాలికని ములుగు క్రాస్ వద్ద గుర్తించి తదుపరి బాలికని విచారించగా తనని కొంతమంది కిడ్నాప్ చేసి గంజాయి త్రాగించి తనపైన అత్యాచారం చేసినారు అని తెలుపగా, ఇట్టి కేసుని ప్రత్యేక దృష్టిసారించిన వరంగల్ సిపి శ్రీ. సన్ ప్రీత్ సింగ్, ఐ పి ఎస్ గారు, డి సి పి సెంట్రల్ జోన్ గారి అద్వర్యంలో, వరంగల్ ఏ సి పి గారి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి నిందుతుల కోసం గాలింపు చేసి వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. ఇట్టి కేసులో దామెర మండలం, ల్యాదేల్ల గ్రామానికి చెందిన ముస్కు లత పడుపు వృతి చేస్తూ ఉండేది. ఈ క్రమం లో ఆమెకి పరిచయం ఉన్న మైనర్ నిందుతురాలి తల్లి తండ్రులు మరణించడంతో అట్టి మైనర్ నిందుతురాలిని తన ఇంటిలోనే ఉంచుకున్నది. ఎవరైనా కొత్త అమ్మాయిలు లేదా చిన్న అమ్మాయిలు ఉన్నట్లయితే ఎక్కువ డబ్బులు కస్టమర్ దగ్గర నుండి వస్తాయని ముస్కులత పథకం వేసి, ఇట్టి మైనర్ నిందుతురాలికి చెప్పి తన స్నేహితురాల్లు ఎవరైనా ఉంటె వారిని ట్రాప్ చేసి వ్యభిచారం చేసిస్తే ఎక్కువ డబ్బులు సంపదించవచ్చు అని ఇద్దరు కలిసి నిర్ణయించుకొని, ఇట్టి మైనర్ నిందుతురాలుకి వరంగల్ నగరానికి చెందిన తన స్నేహితురాలుని (మైనర్) ట్రాప్ చేయడానికి ప్రయత్నిచగా కుదరలేదు. తరువాత ఆమె ద్వారా పరిచయం అయిన భాదిత మైనర్ బాలికని ట్రాప్ చేయొచ్చు అని పథకం వేసుకొని బాధిత బాలికని ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని మాయమాటలు చెప్పి ఒకటికి, రెండు సార్లు స్కూల్ కి వెళ్ళే సమయంలో బాధిత బాలికను వారితో పాటు తీసుకెళ్ళి మైనర్ నిందుతురాలు లవర్ అయిన శంభుని పేట్ కి చెందిన అబ్దుల్ అఫ్నాన్ సహాయంతో మద్యం, గంజాయి త్రాగడం అలవాటు చేసినారు. వారి పైన పూర్తిగా నమ్మకం రావడానికి బాధిత బాలికకు షాపింగ్ చేపించి బట్టలు కొనివ్వడం లాంటివి చేసినారు. ఆ అమ్మాయి వారిని పూర్తిగా నమ్మిన తరువాత తేది: 11-03-2025న సాయంత్రం బాధిత బాలికను ఇంటి నుండి బయటకు రప్పించి సదరు మైనర్ నిందుతురాలు, ఆమె లవర్ అబ్దుల్ అఫ్సాన్ మరియు శంభుని పేట్ ప్రాంతానికి చెందిన వారి స్నిహితులు షేక్ శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్ ల సహాయంతో కారులో బాధిత బాలికను ఎక్కించుకుని వారికి తరుచు గంజాయి అమ్మ మీర్జా ఫైజ్ బేగ్, ఐదూద్ వద్ద గంజాయి కొని నర్సంపేట్ దగ్గరలోని ఎవరు నివాసం ఉండని పాడుబడిన షేక్ సైలాని బాబా వాళ్ళ పాత ఇంటికి తీసుకెళ్ళి బాధిత బాలికకి గంజాయి త్రాగించి ఆమె మత్తు లోకి వెళ్ళగానే సైలాని బాబా ఆమెపై అత్యాచారానికి పాల్పడినాడు. సదరు బాధిత బాలికని గంజాయి తాగుతుండగా, అత్యాచారం చేస్తుండగా వీడియో తియ్యకున్న తీసినాము అని బ్లాక్ మెయిల్ చేస్తూ, నువ్వు రేపటి నుండి మేము చెప్పినట్లు చేయాలి, ఈ విషయం ఎవరికైనా చెప్తే మొత్తం బయట పెడతాము అని బెదిరించి ఆమెని ములుగు క్రాస్ వద్ద దించివేసినారు. నిందితులు అప్పటి నుండి పరారీలో ఉన్నారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఈరోజు ఉదయం నిందితులు అందరి ని అరెస్ట్ చేయడం జరిగింది. విచారణలో వారు తమ నేరాన్ని అంగీకరించడం జరిగినది. అలాగే నిందితుడైన మీర్జా ఫైజ్ బేగ్, వదూద్ వద్ద నుండి 1.8 కేజీల గంజాయిని కూడా సీజ్ చేయడం జరిగింది. ప్రధాన నిందుతురాలు ముస్కులత ఇంటి వద్ద 4300 కండోమ్ పాకెట్స్ తో పాటు నగదు 75000/- రూపాయల స్వాదీనం వేసుకోవడం జరిగింది. నేరస్తుల వద్ద నుండి ఒక బ్రీజా కార్ 04 మొబైల్ ఫోన్ లు స్వాదీనం చేసుకోవడం జరిగింది. నిందితులకి గతంలో కూడా నేరచరిత్ర ఉన్నట్టుగా విచారణలో వెల్లడైంది. నేరాన్ని చేదించడంలో ప్రతిభవాపించిన బి నందిరామ్, ఏ సి పి వరంగల్, జే. వెంకట రత్నం, సి ఐ మిల్స్ కాలనీ, మిల్స్ కాలనీ ఎస్సై లు, సురేష్ మరియు పోలీస్ సిబ్బందిని సిపి అభినందించడం జరిగింది. ఇట్టి నేరస్తులను పోక్సో ఆక్ట్, ఎన్ డి పి ఎస్ ఆక్ట్ మరియు ఇమోరాల్ ట్రాఫికింగ్ ఆక్ట్ లో కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది.

# వెంకటయ్య ఆశయసాధనకు కృషిచేస్తాం

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్

**తొర్రూరు, మార్చి, 18 (ప్రజాజ్యోతి):** కామ్రేడ్ వెంకటయ్య ఆశయ సాధనకు ఎల్లవేళల కృషి చేస్తామని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. మంగళవారం తోరూర్ మండలం గోపాలగిరి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ యనమల వెంకటయ్య మూడవ వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అధ్యక్షతన జరిగింది. సభకు ముందు సీనియర్ నాయకులు సోమిరెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా లో విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలలో చురుకైనా పాత్ర పోసించారు. బడుగు బలహీనవర్గాల పేదలకు ఇండ్ల స్థలాల పోరాటంలో మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక ఉద్యమాలలో కీలక భూమిక పోసించి, పార్టీ నిర్మాణం కోసం అనేక త్యాగలు చేసిన గొప్ప నాయకుడని వారు అన్నారు. పార్టీ నిర్మాణంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వై. వెంకటయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను ముందుకు కొనసాగిస్తామని అన్నారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, వై.వి తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ వామపక్ష ఉద్యమాలలో వై.వి పాత్ర మరువలేనిదని వారు కొనియాడారు. తోరూర్ మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, వెంకటయ్య లేని లోటు తొర్రూరు రాజకీయాల్లో పూడ్చలేనిదని వారు విచారం వ్యక్తం చేశారు. తొర్రూర్ రెవిన్యూ డివిజన్



ఉద్యమంలో వారి కృషి ఎనలేదని వారు అన్నారు. వెంకటయ్య బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనునిత్యం తపించేవాడని, వారి ఆశయ సాధన కోసం కృషి ప్రతి కార్యకర్త పాటు పడ్డప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్టని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు రెడ్డి సోమిరెడ్డి, సాయి మల్లు, దర్గయ్య, మార్క సాంబయ్య, యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, ఊమ్మగాని యాకయ్య, జితేందర్, దొమ్మటి సోమయ్య, కొత్త వెంకట్ రెడ్డి, మధుబాబు, గజ్జి రామ్మూర్తి, నజీర్, బొల్లం మమత సరోజన, వెంకటయ్య మిత్రులు శ్యామకూరి ఐలయ్య, పస్లాది వెంకన్న, రాయిశెట్టి వెంకన్న,కుటుంబ సభ్యులు యనమాల ప్రమీల, క్రాంతి కుమార్ ,కిరణ్ కుమార్ , కళ్యాణి, రాంబాబు, యనమల శ్రీనివాస్, రవి, అనిల్, మనోహర్ తదితరులు పాల్గున్నారు.

## ఎర్రగట్టు వెంకన్న స్వామివారిని దర్శించుకున్న కొండేటి శ్రీధర్



**హసన్ పర్తి, మార్చి, 18(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి ఎర్రగట్టు గుట్ట దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నాయకులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకల హరి శంకర్,హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, 55వ డివిజన్ అధ్యక్షులు పప్పుల రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, వెలిగేటి తిరుపతిరెడ్డి, కుంబర్కర్ సాయి, ఎర్రగట్టు దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కాపాడాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు



**ఎల్కతుర్తి మార్చి, 18(ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో నష్టపోయిన రైతులు భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలను పరిశీలించిన టి ఆర్ ఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక రైతులతో కలిసి పరిశీలన చేయడమైనది ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ. వరి పంటలు ఎండిపోయి నష్టపోయినరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక ఆవేదనతో, సాధారణ రైతులు పురుగుల మందు పట్టుకొని దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు, చేతికి అందే సమయంలో నోటి కాడికి వచ్చిన బుక్క పశువుల పాలయింది ని బోరుణ విలపించారు. ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులను అవేర్నెస్ చేసి ప్రత్యమన్నయ పంటలు సాగు చేసేటట్టు చేయలేకపోవడం. అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు చేయకపోవడం నిర్లక్ష్యం గా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. అధికారులు యుద్ధ ప్రతిపాదికన గ్రామాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 40,000 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా రుణమాఫీ కాక అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల నీరు ఇప్పటికైనా వదిలిపెట్టినట్టయితే అన్ని గ్రామాలకు సకాలంలో రైతులకు న్యాయం జరుగుతుందని కోరారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతు రక్షణ సమితి మండల అధ్యక్షులు కొక్కు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు, నష్టపోయిన రైతులు సిద్దూరి మాధవరావు, వెల్తూరి స్వామి, కర్రె రాజు, రుద్రారపు బాపు, మేకల మల్లయ్య, రేణి కుంట్ల సాగర్, సోనబోయిన మునీందర్, తాళ్ల కుమారస్వామి, జూపాక యాకూబ్, బోడ సందీప్, బోడ వెంకన్న, కోదాటి దేవేందర్ రావు, లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. 46

## బీసీలకు 42 % రిజర్వేషన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు



**భీమదేవరపల్లి మార్చి, 18(ప్రజాజ్యోతి):.** ..స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. దాంతో, మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టడం తో ఆమోదం పొందాయి. బీసీలకు 42 శాతం కల్పించినందుకు స్వాగతిస్తూ భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోభీమదేవరపల్లి మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య ,మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్ ,కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, గణవేన కొమురయ్య ,గజ్జల రమేష్ ,పొన్నాల మురళి, డాక్టర్ ఎద్దులాపురం తిరుపతి ,బొల్లంపల్లి రమేష్ ,జైపాల్ రెడ్డి ,హరికృష్ణ ,గుల్లా పూర్ణచందర్ ,గుడి కందుల రాజు, ప్రశాంత్, వల్లపు మహేందర్ ,రంగు మణిదీప్ ,అరవింద్ గౌడ్ ,వేణు, అరవింద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ కేంద్రంగా 30 పడకల

# హాస్పటల్ ను కేటాయించండి



**భీమదేవరపల్లి మార్చి, 18(ప్రజాజ్యోతి):** 30 రోజుల్లో ముల్కనూర్ హాస్పటల్ 30 పడకల ఆసుపత్రిగా కేటాయించకపోతే హుస్నాబాద్ ఎమ్మెల్యే%జ%క్యాంపు ఆఫీస్ ముట్టడిస్తాం అని బిజెపి జిల్లా నాయకులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల లోని ముల్కనూరులో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా నాయకులు పృథ్వీరాజ్ గౌడ్ పాల్గొని అయన మాట్లాడుతూ మూడు మండలాలు అక్కన్నపేట్. భీమదేవరపల్లి . ఎల్కతుర్తి మండలాలకు రవాణా సౌకర్యం కలిగివున్న ఈ ప్రాంతంలో 30 పడకల హాస్పిటల్ ను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. గత ప్రభుత్వాలు కూడా ఆస్పత్రి కట్టించకుండా కాలయాపన చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి కనీసం పేద ప్రజలకు వైద్యాన్ని అందించలేని దౌర్భాగ్య పాలన కొనసాగుతోంది . ఎమ్మెల్యేగా గెలిచే ముందు రోజుకో గ్రామంలో పాదయాత్ర చేస్తా అని 15 నెలల్లో ఒక్క గ్రామం లో కూడా పాదయాత్ర చెయ్యకుండా కనీసం పేద ప్రజలను కూడా పరమర్శించలేని పాలనను కొనసాగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్. నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎల్కతుర్తి నుండి మెదక్ వరకు 850 కోట్లతో 4 లైన్ రోడ్డు వేస్తుంటే పరిశీలిస్తున్నవ్ కానీ పేద బడుగు బలహీన వర్గాల కోసం హాస్పిటల్ కట్టించలేకపోతున్నావు ఇది నీ పాలనకు నిదర్శనం. 30 రోజులల్లో 30 పడకల హాస్పిటల్ కేటాయించకపోతే 24 గ్రామాల ప్రజలను హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తాం అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య. పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్. గండు సారయ్య. గుండెల్లి సదానందం. తీగల రాజు. దొంగల వేణు. లక్కిరెడ్డి మల్లారెడ్డి. దొంగల రాణా ప్రతాప్. బొజ్జపురి పృథ్వీరాజ్. బైరి సదానందం. సిద్ధమళ్ళ రమేష్. పోడేటి బిక్షపతి. ప్రదీప్ రెడ్డి. రాంనగర్ శ్రీకాంత్. సాయి యాదవ్. సోప్పరి నవీన్. అలుగు భాస్కర్. రమేష్ పాల్గొన్నారు.

## దామెర కుంటలో అగ్నిప్రమాదం

### -షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**భూపాలపల్లి బ్యూరో మార్చి, 18(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ంలోని దామరకుంట గ్రామంలో మంగళవారం రోజు అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ ఇల్లు దగ్ధమైంది. దామెర కుంట గ్రామానికి చెందిన దుర్గం గట్టుమల్లు కుటుంబ సభ్యులు మంగళవారం వ్యవసాయ పనుల కోసం వెళ్లిన క్రమంలో అంతలోనే ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్ లో మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న బీరువా సామాన్లు, వస్తువులు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సుమారు 5 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మార్చి, 18(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు బాధ రవి సోదరుడు బాధ వెంకన్న ఇటీవల మరణించ గా, మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్ర బెల్లి దయాకర్ రావు. బీ. ఆర్. ఎస్ మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ , లేత కుల రంగారెడ్డి, ఎండి యూసఫ్, పూస మధు, మండల సీని యర్ నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు. 3

## వెంకటేశ్వర స్వామి కి పత్యేక పూజలు చేసిన పిసిసి మెంబర్



**హసన్ పర్తి, మార్చి, 18(ప్రజాజ్యోతి):** ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసినటువంటి మాజీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి, పిసిసి మెంబర్ నమిండ్ల శ్రీను వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్ల దుర్గ రామ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు, 66వ డివిజన్ యువజన నాయకులు పుల్లా అనిల్, కొండల్ నితీష్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరసన దీక్షలు



**హసన్ పర్తి, మార్చి, 18(ప్రజాజ్యోతి):** హసనపర్తి మండల కేంద్రం లో తాసిల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న నిరసన దీక్షలలో భాగంగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు పుట్ట రవి మాదిగ పాల్గొని సంగీభావం తెలిపారు. కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరేపెల్లి పవన్ మాదిగ, మేకల రమేష్ మాదిగ రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ తాళ్ల సంపత్ మాదిగ బోడ సాంబయ్య మాదిగ తాళ్ల రమేష్ మాదిగ సంఘాల కోటి రేణిగుంట్ల క్రాంతి పాల్గొన్నారు. 56

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**హసన్ పర్తి,మార్చి, 18(ప్రజాజ్యోతి):** నిరుద్యోగ యువకుల కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగ తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం మొదలు పెట్టిన సందర్భంగా మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సుధాకర్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డీ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెళ్లపల్లి తిరుపతి,66వ డివిజన్ అధ్యక్షులు కనుపర్తి కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. 54

## అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం

**సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం**
**పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో**
**భారీ ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**
**బీసీ నాయకత్వం వర్ధిల్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని**
**కోరిన బీసీ నాయకులు**





**ఎల్కతుర్తి మార్చి 18 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే తర్వాత మేనిఫెస్టోలోకి ఇచ్చినటువంటి హామీలను దశలవారీగా అమలు చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ బిసి కుల గణన హామీ ప్రకారం కుల గణన చేపట్టిన అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు .బీసీలు అందరూ ఒకటే బీసీ ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు బీసీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు బీసీలు అంతా ఐకమత్యంతో తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



**భీమదేవరపల్లి మార్చి 18 ప్రజా జ్యోతి** ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కష్టపలితమే ఈరోజు వర్గీకరణ సాధన అని ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల క్రితం షెడ్యూల్ వర్గీకరణ కోసం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి మాదిగ బిడ్డలు ప్రాణాలు అర్పించడం జరిగింది అయినా షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఎన్నో అవమానాలు ఆటంకాలు నిర్బంధాలు అరెస్టులు చేసి జైల్లో పెట్టిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కష్టపలితమే ఈరోజు వర్గీకరణ సాధన అని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు .గత సంవత్సరం ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాల వాళ్లు షెడ్యూల్ కులాల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చినటువంటి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ జరుగుతున్నటువంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా వర్గీకరణ చేస్తా అని మాట ఇచ్చినటువంటి సందర్భంలో 8 నెలలు కాలయాపన జరిపిన ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకుని షెడ్యూల్ కులాల వర్గీకరణ ఆమోదం పొందడం జరిగింది . దానికి ఎమ్మార్పీఎస్ తరఫున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా మందకృష్ణ మాదిగ ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం గుండె జబ్బుల పిల్లల కోసం పోరాటం చేసినటువంటి ఘనత ఎమ్మార్పీస్ దే. ముఖ్యంగా ఎస్సి వర్గీకరణ సాధనలో అమరులైన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము. ఏదేమైనా మాదిగ మాదిగ ఉపకులాలకు 30 సంవత్సరాల కు న్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి ,భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ,రాష్ట్ర అంబేద్కర్ కార్యదర్శి కండె సుధాకర్ ,సీనియర్ నాయకులు తాళ్లపల్లి ఆశీర్వాదం ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ అధ్యక్షులు ఉష కోయిల ప్రకాష్ ,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్, పీపుల్స్ డైరీ స్టేట్ కోఆర్డినేటర్ కండె రమేష్, మహిళ నాయకురాలు పాపక్క, రాధ ,పార్నందుల సురేష్ ,అంబాల చెక్రపాణి, కండె చెక్రపాణి, సంజీవ్, ఎర్ర కార్తీక్ మాజీ ఎంపీటీసీ రమేష్ మాడుగుల ప్రభాకర్ గిన్నారపు కూమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలి



**ఎల్కతుర్తి మార్చి 18 (ప్రజాజ్యోతి)** బీసీ రిజర్వేషన్ల పెంచుతూ చట్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి బిల్లుకు మద్దతు పలికిన రాజకీయ పార్టీలకు ధన్య వాదాలు తెలుపుతున్నమని బీసీ ఆజాది ఫెడరేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నార్లగిరి మహేందర్ అన్నారు. మంగళవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఇచ్చిన హామీల ను అమలు చేయాలని గత ఏడాదిన్నర కాలంగా బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్విరామ పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కులగనణ చేపట్టి, బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్ల కోసం బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోది ంపజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలుపు తున్నా మని అన్నారు. బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు .కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించకుండా పార్లమెంట్లో ఈ బిల్లును ఆమోదింపజేసి 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించి బీసీలకు మేమెంతో మాకంత వాటాను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కుల గణన, తెలంగాణ రాష్ట్ర బీసీ బిల్ ఆమోదం కోసం ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గతంలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేపట్టిన ఆమరణ దీక్ష కార్యక్రమం వలన ఒత్తిడి జరిగి రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను చేపట్టిందని, బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్య ంలో నిర్వహించిన నిర్విరామ నీరసల కార్యక్రమాల వలన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు, రాష్ట్రంలో బీసీ కమిషన్ ఏర్పాటు, కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడిగా బీసీ కి అవకాశం ఇవ్వడం, బిఆర్ఎస్ పార్టీ శాసనమ ండలి ప్రతిపక్షనేతగా బీసీకి అవకాశం ఇవ్వడం, ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు అవకాశాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.

విరోచిత పోరాట ంతో ప్రాణ త్యాగానికి సిద్ధపడి ఆమరణ దీక్ష చేసి ప్రభుత్వాన్ని కదిలించి నేడు బీసీ బిల్ కు కారకుడైన బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఉద్యమ స్ఫూర్తికి యువ్వాతు బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. జాతీయ స్థాయి కుల గణన, పార్లమెంట్లో బీసీ బిల్ ఆమోదం కోసం ఈ నెల 25 నుంచి ఢిల్లీలో ఆమరణ దీక్ష చేపట్టబోతున్నట్లు కేంద్రంలో అధికారంలో బిజెపి పార్టీ వెంటనే బీసీలకు న్యాయం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ రామోజు సతీష్ చారి, ఉపాధ్యక్షులు కృష్ణం రాజు, మహేష్ చారి, కాశారాజు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ కూడలిలో చలివేంద్రం ఏర్పాటు



**పరకాల,మార్చి 18(ప్రజాజ్యోతి):**
పట్టణంలోని బస్టాండ్ కేంద్రంలో మంగళవారం శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో చలివేంద్రం (కూల్ వాటర్) కేంద్రాన్ని ఏర్పాటు చేయగా స్థానిక సంజయ్ మెడికల్ షాప్ యాజమాన్యం నాగ బండి సంజయ్, గంగ వాటర్ ప్లాంట్ యాజమాని లక్ష్మణ్ ప్రజా సేవలో భాగంగా చలివేంద్రమును ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్, అరుణ ఫర్టిలైజర్ నిర్వాహకులు గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరకాల చుట్టుప్రక్కల మండలాల ప్రజలు నిత్యం విద్యా ,వ్యాపార అవసరాల నిమిత్తం ప్రయాణం చేస్తుంటారు. అందులో భాగంగానే వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి మా వంతు బాధ్యతగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ ప్రజల దాహార్తిని, ఎండ తీవ్రతను బట్టి కూల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా**



**పరకాల రూలర్ ,మార్చి 18 (ప్రజాజ్యోతి )**
మండలంలోని కామరెడ్డి పల్లె గ్రామంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో రేణిగుంట్ల కుమారస్వామి ,(ధర్మ) సమ్మయ్య ఇల్లు దగ్ధం కావడంతో మంగళవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన అనుచరులతో సందర్శించి బాదిత కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు ఇంట్లో నీ వస్తువులు ,నిత్యవసర వస్తువులు ,వంట సామాగ్రి 5 క్వింటాళ్ల బియ్యం, లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలపడంతో స్పందించిన మాజీ ఎమ్మెల్యే వాపోతూ బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక తహసిల్దార్ తో ఫోన్లో మాట్లాడి తక్షణమే బియ్యం, నిత్యవసర సరుకులు అందేలా చూడాలని కోరారు .అదేవిధంగా బాదిత కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందించాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ,నాయకులు, కార్యకర్తలు ,యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మంత్రుల పర్యటన





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 18 బీ(ప్రజాజ్యోతి )**
జిల్లాలోని హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామ శివారులో దేవాదుల ప్యాకేజీ త్రీలో భాగంగా నూతనంగా నిర్మించిన పంప్ హౌస్ మోటార్లను మంగళవారం ప్రారంభిం చుటకు రాష్ట్ర నీటిపారుదల ,ఆయకట్టు అభివృద్ధి ,ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ ,సమాచార సంబంధ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు స్థానిక కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు దేవాదుల ప్యాకేజీలో భాగంగా నూతనంగా నిర్మించిన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభించి రైతుల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు .ప్రతి ఎకం ాకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని గత పాలకుల నిర్లక్ష్యంతో దేవాదుల పంపు హౌస్ ను ప్రారంభించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ,రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ,హనుమకొండ ,వరంగల్ జిల్లా కలెక ్టర్లు పి ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద ,వరంగల్ జి డబ్ల్యూ సి కమిషనర్ అశ్విని తానాజీ వాకిడే ,దేవాదుల అధికారులు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. 57

# ఆరు వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

**- నిరుద్యోగ యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**
**- రాష్ట్ర కోఆపరేటివ్ ఎఫెక్ట్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి/ ఐనవోలు ,మార్చ్ 18 బీ(ప్రజాజ్యోతి )**
6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగ యువతకు ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర కో -ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు .మంగళవారం మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆరువేల కోట్లు కేటాయించడంతో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కోఆపరేటివ్ ఎఫెక్ట్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అందుకు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగుల బ్రతుకులు మార్చేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీల నిరుద్యోగులకు లబ్ధి చేపడుతుందని ,ఒక్కొక్క లబ్ధిదారునికి నాలుగు లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నట్లు తెలిపారు .60 నుండి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలను మంజూరు ప్రభుత్వం చేయనుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా మంత్రులు సీతక్క సురేఖ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, నిరుద్యోగ యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# జయ నర్సింగ్ కాలేజీని సీజ్ చేసిన గ్రేటర్ అధికారులు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి ,మార్చి 18 (ప్రజాజ్యోతి )**
గత మూడేళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్ కు బకాయి పడి ఉన్న ఆస్తిపన్ను 44 లక్షలు చెల్లించని కారణంగా జయ నర్సింగ్ కాలేజీని సీజ్ చేసినట్లు జి డబ్ల్యూ ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ జయ నర్సింగ్ కళాశాల యాజమాన్యం కోర్టు కేసు కొనసాగుతుందని చెబుతూనే నర్సింగ్ కళాశాలను నడుపుతున్నారని గుర్తించిన బల్దియ అధికారులు బకాయిపడి ఉన్న పన్నులను చెల్లించాలని కోరుతూ రెడ్ నోటీస్ జారీచేసిన స్పందన లేకపోవడంతో నర్సింగ్ కళాశాల విద్యార్థులను ,సిబ్బందిని బయటకు పంపించి కళాశాలను సీజ్ చేసినట్టు




తెలిపారు. బల్దియాకు చెందిన అధికారులు గత వారం రోజులుగా ప్రాపర్టీ టాక్స్ చెల్లింపు విషయంలో ఇప్పటికే సుమారు 356 ప్రా పార్టీలను సీట్ చేయడం జరిగిందని నగర ప్రజలు ప్రాపర్టీ, నల్ల బకాయిలు వెంటనే అధికారులకు చెల్లించి సహకరిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో యూసఫ్ ఉద్దీన్, ఆర్ఐలు సురేష్, రజిని ,భరత్ చంద్ర ,శ్రీకాంత్, బిల్ కలెక్టర్లు ,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.